## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 7 జూన్ 2025 పేజీలు : 8 వెల : 2.00


## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్పీడ్

## రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపిన కలెక్టర్




పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్పీడందుకున్నాయి. ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. జిల్లాకు 7,862 ఇండ్లు మంజూరు కాగా, 7,828 ఇండ్ల శాంక్షన్ లెటర్లు లబ్ధిదారులకు అందజేశారు. కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ప్రత్యేక చొరవ తీసుకుంటుండడంతో జిల్లా యంత్రాంగం ఉరుకుల పరుగుల మీద శాంక్షన్ లెటర్లు అందజేస్తున్నారు. ఇటీవల కరీంనగర్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపిన కలెక్టర్‌ను అభినందించారు. స్పీడ్‌గా ప్రొసీడింగ్ లెటర్లు రాజన్నసిరిసిల్లలో వేములవాడ, సిరిసిల్ల నియోజకర్గాలకు చెరో 3500 చొప్పున 7వేల ఇండ్లు మంజూరయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున 7862 ఇండ్లు మంజూరు కాగా.. వీటికి అదనంగా జిల్లాకు మరో 4696 ఇండ్లను ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసింది. దీంతోపాటు ఇటీవల రుద్రంగి మండల కేంద్రంలోని జరిగిన రెవెన్యూ సదస్సుకు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ మీటింగ్‌లో వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గంలో ముంపు బాధితుల కోసం మరిన్ని ఇండ్ల కావాలని అడగగా మరో 1750 ఇండ్లు ఇవ్వనున్నట్లు పొంగులేటి ప్రకటించారు. వీటికి సంబంధించిన జీవో జారీ కావాల్సి ఉంది. మొత్తంగా జిల్లాకు 14,308 ఇండ్లు మంజూరయ్యాయి.

## గుండెపోటుతో తహసిల్దార్ మృతి




హనుమకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి శుక్రవారం ఉదయం విధినిర్వహణలో భాగంగా కార్యాలయానికి వచ్చారు. అయితే ఏం జరిగింతో తెలియదుగానీ ఆయన ఉన్నట్లుండి కాసేపటికే సీట్లోనే గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఇటీవల ఆయన కాలికి గాయం కావడంతో కొన్నాళ్ల పాటు సెలవులో ఉన్నారు. దాని నుంచి కోలుకున్న ఆయన ఇటీవల మళ్లీ విధులో చేరారు. ఎంతో సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్న శ్రీపాల్ రెడ్డి హఠాన్మరణం స్థానికంగా చర్చణీయాంశంగా మారింది. దాదాపు రెండున్నర సంవత్సరాలుగా హన్మకొండ తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీ పాల్ రెడ్డి రెవెన్యూ శాఖలో ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్, ఆర్డిఓ రమేష్ రాథోడ్ ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. కాగా మృతి చెందిన తహశీల్దార్ శ్రీపాల్‌రెడ్డికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆయన కుటుంబం హనుమకొండలో నివాసం ఉంటున్నారు.



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన బిజిగిరిషరీఫ్ దర్గా...

- పలు ప్రాంతాల నుండి భక్తులు రాక...
- మతసామర్యానికి ప్రతీక...
- సర్వమతాల సమ్మేళనానికి ప్రతీక...

**జమ్మికుంట, జూన్ 06( మన వార్త ప్రతినిధి):** ఉర్సు ఉత్సవాలకు బిజగిరి షరీఫ్ దర్గా ముస్తాబైంది. సర్వమతాల సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ దర్గా మత సామరస్యానికి ప్రతీక వైషమ్యలకు చరమగీతిక ఉర్సు ఉత్సవాలు జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని ప్రముఖ ముస్లిం పుణ్యక్షేత్రం దర్గా హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహ్మాతుల్లహ్ ఆలై దర్గా ఉర్సు ఉత్సవాలు శనివారం నుండి ప్రారంభమవుతున్నాయి. వందల ఏళ్ళ నుండి కులమతాలకతీతంగా సర్వమతాలకు వేదికగా కుల, మత, వర్గ, సామాజిక వైషమ్యాలకు అతీతంగా జరిగే ఉర్సు ఉత్సవాలకు వేదికగా నిలుస్తుంది. బిజిగిర్ షరీఫ్ ఉర్స్ ఉత్సవాలు బక్రీద్ పండుగ జులై 07.-06-2024నుండి 09.-06-2024 వరకు కొనసాగే ఈ ఉత్సవాల్లో వేలాది భక్తులు హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి దర్గాను దర్శించుకుంటారు. తమ కష్టాలు తొలగిపోవాలని కోరికలు నెరవేరాలని వేడుకుంటారు. తెలంగాణాలోనే అత్యంత ప్రముఖ పవిత్రమైన బిజిగిరిషరీఫ్ దర్గాను 11వ శతాబ్దంలో నిర్మించినారు. సుమారు 863 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న దర్గాలో హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి రహ్మాతుల్లాహ్ అలైతో పాటు ఆయన సోదరుడైన హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావళీ వీరి కుమారులైన హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావళి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావళి సమాధులున్నాయి. జమ్మికుంట పట్టణానికి తొమ్మిది కిలోమీటర్లు దూరంలో విశాలమైన గుట్టలు, ప్రకృతి రమణీయత ఆహ్లాదకరమైన వాతావరణానికి అనుసంధానమై చారిత్రక ఆధ్యాత్మిక ప్రాశస్త్యం గల ఈ దర్గా ఉంది. ఇస్లాంతో పాటు అల్లాహ్ సందేశాన్ని దివ్య ఖురాన్ లోని సూక్తులను ప్రజలకు తెలియజేస్తు మధ్య యుగాలకాలంలో అరబ్బు దేశం నుండి వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ మానవత్వమే మతం అని విశ్వమానవ సమానత్వాన్ని చాటుతు బిజిగిర్ షరీఫ్ చేరుకొని దర్గాను నిర్మించుకున్న హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి తన జీవిత కాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన కరుణ దయ వల్ల ఎందరో ప్రజలు సుఖ శాంతులలో జీవనం గడుపగలినారు. హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా జిల్ హజ్ మాసంలో జూన్ మాసంలో వారం రోజుల పాటు ఉర్సు ఉత్సవాలు జరుగుతాయి. నిష్టలతో వేడుకునే భక్తుల కోరికలను హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి తీరుస్తారనీ ప్రసిద్ధి. **ఉర్స్ ఉత్తవాలు:** ఉర్సు ఉత్సవాల సందర్భంగా 07 శనివారం బక్రీద్ పండుగ రోజున సాయంత్రం గుసుల్ షరీఫ్ కార్యక్రమం నిర్వహిస్తారు. దర్గా కమిటి అధ్యక్ష ఆధ్వర్యంలో జరిగే చాదర్ గుల్ కార్యక్రమంలో దర్గా ముజావర్లు హైదారాబాద్ నుండి తెచ్చిన ప్రత్యేక చాదర్లు శనివారం 07-06-2024 సాయంత్రం దర్గాలోని సమాదులను అలంకరించనున్నారు. శనివారం రాత్రి కొత్తగూడెం వాస్తవ్యులైన శ్రీ కీర్తిశేషులు గాజీ గోవర్ధన్ బృందం సుమారు మూడువేల మంది భక్తులకు అన్నదానం చేయనున్నారు. బక్రీద్ పర్వదినం రాత్రి ముఖ్యఘట్టమైన సంధల్ షరీఫ్ (గ్రంధలేపనం)ను మొళ్ళపల్లె, పెద్ద బిజిగిర్ షరీఫ్ గ్రామాల నుండి ఉత్సాహపూరిత వాతావరణంలో భక్తుల మేళాతాళాల మధ్య సంధల్ ను ఊరేగింపుగా దర్గాకు తీసుకొవచ్చి భక్తి శ్రద్ధలతో సమాధులకు అలరింపజేస్తారు. ఉర్సు సందర్భంగా మహ్మద్ ప్రవక్త ఉపదేశాలను ఆలపిస్తూ ఖవ్వాలి నమ్మేళనాలు జరుపుతారు. **భక్తుల నమ్మకం:** ప్రజల భక్తి విశ్వాసాలకు చారిత్రక చిహ్నంగా నిలిచిన ఈ దర్గా పై భక్తులకు ఎనలేని విశ్వాసం ఉంది. దర్గాలో జరిగే ఉర్సు





ఉత్సవాలకు హిందూ, ముస్లిం, సిక్కు తదితర అన్ని మతాల భక్తులు హాజరవుతుంటారు. దర్గాషరీఫ్ మన దేశంలోని మత సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తోంది. అనేక రుగ్మతలు దీర్ఘకాలిక రోగాలు, మానసిక రోగాలు నయం కావాలని ఇక్కడ వేడుకుంటారు. ఆరోగ్యం కుదట పడిన తర్వాత "కందురు" పేరిట తమ మొక్కులు తీర్చుకొంటారు. ఈ దర్గాకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్ఘడ్, మధ్యప్రదేశ్ జారండ్ తో పాటు వివిధ ప్రాంతాల నుండి అనేక మంది భక్తులు వస్తుంటారు. **ఉర్సు ఉత్సవాలకు హాజరుకానున్న ప్రజాప్రతినిధులు:** దర్గా ఉర్సు ఉత్సవాల కార్యక్రమానికి తేదీ 08-06 -2025 ఆదివారం రోజున ఉదయం తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి,హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ శ్రీమతి పుల్లూరి స్వప్న- సదానందం, జమ్మికుంట తహసిల్దార్ ఎన్ వెంకట్ రెడ్డి, బిజిగిర్ షరీఫ్ గ్రామ కార్యదర్శి ఇంగ్లే రాజు తదితరులు దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించి ఉత్సవాలలో పాల్గొనున్నారు. ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట సిఐ శ్రీ ఎస్ రామకృష్ణ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి, పోలీస్ బందోబస్తు నిర్వహించనున్నారు. **ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు:** దర్గా ఉర్సు ఉత్సవాలు జరుపుటకు దర్గా ముతవల్లి కమిటీ దర్గాను, మినార్లు, చారిత్రాత్మక కట్టడాలకు రంగులు వేయించారు. దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు త్రాగునీరు, వైద్యం, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సౌకర్యం, జనరేటర్,వసతి, బస్సు సౌకర్యం విస్తృతంగా ఏర్పాట్లను చేస్తున్నట్టు దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా ముతవల్లి కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్‌బీదర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, షా హుస్సేన్ సభ్యులు అహ్మద్,లతీఫ్ హుస్సేన్, ఆజమ్,జలీల్,తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు మార్గదర్శకాలు




తెలంగాణరాష్ట్రంలో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తున్నది. ఈ మేరకు కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు మార్గదర్శకాలు రూపొందించి ముందుకెళ్లాలని నిర్ణయించింది. ప్రధానంగా 500 కంటే తక్కువ జనాభా ఉన్న పల్లెలను గ్రామ పంచాయతీలుగా మార్చడంతో ప్రభుత్వానికి అదనపు భారమే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని అధికారులు అంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధుల నుంచి ప్రభుత్వానికి పెద్దసంఖ్యలో ప్రతిపాదనలు వచ్చాయి. కొత్త పంచాయతీలు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టు నేతలు గుర్తుచేస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై వీళ్లంతా ఒత్తిడి తీసుకొస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త గ్రామ పంచాయతీల కోసం 250 వరకు పంచాయతీరాజ్ శాఖకు దరఖాస్తులు వచ్చాయి. వాటికి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలు కూడా జతచేసి ఉన్నాయి. దీనిపై పంచాయతీరాజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి నుంచి వివరాలు తెప్పించారు. చాలా దరఖాస్తులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లేకపోవడంతో వాటిని పెండింగ్ లో పెట్టినట్టు తెలిసింది. రాష్ట్రంలో ప్రస్తుతం 12,777 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్త పంచాయతీల కోసం సుమారు 250 దరఖాస్తులు రాగా అందులో 37 గ్రామాల్లో మాత్రమే 500 జనాభా ఉన్నట్టు తేలింది.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలంటే కనీసం 500 జనాభా ఉండాలని, పల్లెకు, పల్లెకు మధ్య 3 కిలోమీటర్ల దూరం ఉండాలని పంచాయతీరాజ్ చట్టంలో స్పష్టంగా ఉంది. దీంతో ఇలాంటి దరఖాస్తులను పెండింగ్ లో పెట్టారు. త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కొత్త పంచాయతీల ఏర్పాటు సాధ్యం కాదని పంచాయతీరాజ్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# సర్కారు బడిలో చదువు జీవిత పాఠాలకు గెలుపు




**-సర్కారు బడికి పోదాం-వేలైన విద్యను పొందుదాం..**
**-సివిఐ జిల్లా సమితి సభ్యులు,మాజీ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6( మన వార్త ప్రతినిధి)**

కొత్తగూడెం మండల పరిధిలోని 11వ వార్డు చిట్టి రామవరం తండ ప్రభుత్వ పాఠశాల యందు ఈరోజు భూక్యా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది.

ఈ సందర్భంగా భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ సర్కార్ బడిలో చదువు జీవిత పాఠాలకు గెలుపు సర్కార్ బడికి పోదాం మేలైన విద్యను పొందుదాం అని అన్నారు. ప్రతి ఒక్క చిన్నారుల తల్లిదండ్రులు చదువు యొక్క గొప్పతనం పిల్లలకు తెలిసే విధంగా ముందుగా అంగన్వాడి స్కూల్ తర్వాత స్కూల్ కి విద్యను అభ్యసించే విధంగా పిల్లల తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ సాయి ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప గొప్ప కు చదువులు చదివి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయవలసిందిగా ఈ యొక్క సందర్భంగా తెలియజేయడమైనది అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఉషా దేవి, కిషన్, ప్రిస్కిల్లా మరియు అంగన్వాడి టీచర్స్ శ్రీదేవి,తులసి బాయి, ఈశ్వరి విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ 12వ వార్డు లో శరవేగంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇల్లుల నిర్మాణం



**-ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న తూము మధు మాజీ కౌన్సిలర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం గణేష్...**
**వేములవాడ , జూన్ 06 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు కూడు, గూడు, ఇబ్బంది లేకుండా చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తూము మధు మాజీ కౌన్సిలర్ .ఖమ్మం గణేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నారు. వేములవాడ 12 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా. మాజీ కౌన్సిలర్ తూము మధు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారుల వేగంగా నిర్మించుకోవాలనిలబ్దిదారులకు సూచించారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే 1లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు.ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారాలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**-సుజాతనగర్ ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతి పత్రాలు అందజేసిన ఐక్యవేదిక నాయకులు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6( మన వార్తా ప్రతినిధి )**

ఇటీవల సుజాతనగర్ మండల ఎమ్మార్వో గా నూతన బాధ్యతలు చేపట్టిన కృష్ణ ప్రసాద్ ను మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల నాయకులు శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు, పూల బొకే అందించి శాలువాతో స్వాగత శుభాకాంక్షలు తెలిపారు ,మండలంలో రెవిన్యూ విషయమై రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లారు, ఎంపీడీవో ఆఫీస్ ఇంచార్జ్ శ్రీనివాస్ కు పలు సమస్యల వినతి పత్రం అందజేశారు ,ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, కార్పొరేషన్ రుణాలు ఎస్సీ వర్గీకరణ తో మంజూరు చేయాలని అందులో వికలాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేయాలని, అలాగే సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, బస్ షెల్టర్ లేక ప్రయాణికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, సెంటర్లో బస్టాండ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, ఈ సందర్భంగా నాయకులు స్పందిస్తూ ఇదివరకే టాయిలెట్స్ బస్టాండ్ సమస్య విషయమై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, మంజూరు అయ్యాయని కట్టిస్తామని అంటున్నారే తప్ప ఆచరణలో అది కనిపించటం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేకపోతే మండల కేంద్రంలో దీక్షలు చేపడతామని ఐక్యవేదిక నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, ఉపాధ్యక్షులు అంకి శెట్టి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు, సహాయ కార్యదర్శి తడిక మల్ల దిలీప్, ప్రత్యేక ఆహ్వానితులు మంద రాజు, మురిపిటి నాగేష్ ,గుండేటి రాములు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, సిరిగిరి మురళి ,కత్తి కృష్ణ ,మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు, గార్ల రవి ,మురిపిటి నాగయ్య, కొండ్రు ప్రవీణ్ ,గంగపురి వెంకటేశ్వర్లు, కాకటి రాము, దంసలపూడి పవన్ ,తగరం రమేష్ దితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ , జూన్ 06 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రుద్రంగి మండల కేంద్రంలో 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రుద్రంగి గ్రామ ప్రజల చిరకాల స్వప్నం 1 కోటి 43 లక్షలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.త్వరిత గతిన ఆస్పత్రి నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు, అధికారులకు ప్రభుత్వ విప్ సూచించారు.

# మోడీ 11 ఏళ్ల పాలనలో ఎన్నో విజయాలు సాధించాం




**మల్యాల. జూన్ 06(మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవా రెడ్డి మాట్లాడుతూ. వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 11 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు చేపట్టి చారిత్రక విజయాలతో కొనసాగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీడే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోడీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్. కొణిదెల రాజన్న. నేరెళ్ల శ్రవణ్ కుమార్. బొట్ల ప్రసాద్. కెల్లేటి రమేష్. ముదిగంటి రాజు. బొడిగ సురేష్. పిల్లి రాజశేఖర్. కటకం లత. అవుదుర్తి రమ. పొన్నం సాయికుమార్. సామ మైపాల్ రెడ్డి. కొను శ్రీనివాస్. జవ్వాజి రాజ్ కుమార్. నీలం రవి. నక్కా ఆనందం. భూసారపు మౌనిక్. కందుల వినోద్. గడ్డం నడిపి మల్లేశం. బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైనికులకు మద్దతుగా క్రికెట్ పోటీలు



**-జవాన్ కప్ క్రికెట్ టోర్నీ ఏర్పాటు అభినందనీయం..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6 (మనవార్త ప్రతినిధి )**

కొత్తగూడెం:-క్రీడాస్ఫూర్తితో భారత జవాన్లకు సంఘీభావం తెలిపిన మీడియా లెవెన్ జట్టు ఇండియన్ ఆర్మీకి మద్దతుగా క్రీడాస్ఫూర్తితో సంఘీభావం తెలిపేందుకు జవాన్ కప్ ఏర్పాటు చేయడం అభినందనీయమని టి.యూ డబ్ల్యూ.జె ( ఐ.జే.యూ ) యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం నుండి నాలుగు రోజులపాటు ప్రకాశం స్టేడియంలో మీడియా లెవెన్ జట్టు ఆధ్వర్యంలో నిర్వహించే జవాన్ క్రికెట్ టోర్నీలో పాల్గొని మీడియా లెవెన్ జట్టు సభ్యులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనకోసం , రేపటి తరాల మన భవిష్యత్తు కోసం వారి ప్రాణాలు లెక్కచేయకుండా మన భారతదేశాన్ని కాపలా కాస్తూ విధులు నిర్వహిస్తున్న భారత జవాన్లకు పాదాభివందనాలని అన్నారు. జమ్మూకాశ్మీర్ పహల్గామ్ లోని పర్యాటకుల పై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడులకు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో మన సైన్యం పాకిస్తాన్ ను కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయం సాధించిన సందర్భంగా భారత జవాన్లకు మద్దతుగా కొత్తగూడెం మీడియా లెవెన్ జట్టు క్రీడాస్ఫూర్తితో సంఘీభావం ప్రకటించడం అభినందనీయమన్నారు. భారత జవాన్లను గుర్తు చేస్తూ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీలో గెలుపొందిన ప్రైజ్ మనీ సైతం జవాన్లకు అంకితం చేయాలన్న ఆలోచన చాలా మంచిదన్నారు. ఇదేవిధంగా మన ఇండియన్ క్రికెట్ లీగ్ ఐ.పి.ఎల్ కూడా ఇండియన్ ఆర్మీ కి అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరారు. అదేవిధంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. ముందుగా పహల్గామ్ లో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు. మీడియా 11 జట్టు ఆధ్వర్యంలో భారత జవాన్ల కు మద్దతుగా సహాయ నిధిని ఏర్పాటు చేసిన క్రమంలో సహాయ నిధిని ప్రారంభించారు.

# ఆపరేషన్ కగార్ పేరిట హత్యకాండలను వెంటనే ఆపాలి



**-మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6 (మనవార్త ప్రతినిధి )**

కొత్తగూడెం ఆపరేషన్ కగార్ పేరిట సాగిస్తున్న హత్యాకాండలను వెంటనే ఆపాలని మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో కొత్తగూడెం రైటర్ బస్తీలోని ఐఎఫ్టియు కార్యాలయం నందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మచ్చ వెంకటేశ్వర్లు,సిపిఐ ఎంఎల్ ప్రజాపంద జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాటోత్ కృష్ణ, టీజేఎస్ రాష్ట్ర నాయకులు రామనాథం లు మాట్లాడుతూ ఈ 17 నెలల కాలంలో ఆపరేషన్ కగారి పేరిట 540 మంది పైగా మావోయిస్టు పార్టీలను అందులో 300 మందికి పైగా ఆదివాసీలను హత్యలు చేస్తున్నారని ఈ హత్యాకాండలను ఆపాలని వారన్నారు.మావోయిస్టు కేంద్ర కమిటీ మూడు లేఖలు చర్చలకు వస్తామని పంపిన అమిత్ షా, మోడీ పెడచెవిన పెట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని నంబల కేశవ రావు నుండి మొదలుపెట్టి నిన్న సుధాకర్ వరకు వేటాడి చంపుతున్నారని వీరితోపాటు ఆదివాసులను కూడా హతమారుస్తున్నారని వారన్నారు.కాల్పులు జరిగాయని చెబుతూనే కాల్పులు గాయపడ్డ వారిని కూడా కనీసం ఆస్పత్రికి వైద్యానికి తీసుకొచ్చే పరిస్థితి లేదని కాల్చివేస్తున్నారని ఆయన అన్నారు.ఛత్తీస్ ఘడ్ ఆదివాసులపై మావోయిస్టులపై ప్రభుత్వం సాగిస్తున్న దాడులను ఆపాలని శాంతి చర్చలు జరపాలని కోరుతూ శాంతి చర్చల కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 14న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల పార్టీల నాయకులు నందిపాటి రమేష్,వై గోపాలరావు,రాజశేఖర్,ప్రణయ్ కుమార్, బంక వెంకటేశ్వర్లు బి శివ తదితరులు పాల్గొన్నారు.

# నేర పరిశోధనలో సిసి కెమెరాల పాత్ర కీలకం



**-కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలి...**
**-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్...**

**జహీరాబాద్, జూన్ 6 (మన వార్త)**: నేర పరిశోధనలో కీలక పాత్ర వహిస్తూ, నేరాలను నియంత్రించడంలోను సిసి కెమెరాలు ఎంతో దోహద పడతాయని సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేస్తూ, పిరమిల్ పరిశ్రమ సహకారంతో జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన 93-సిసి కెమెరాలను శుక్రవారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ఆధునిక సాంకేతికతను కలిగి, రాత్రి సమయంలో సైతం చూడ గలిగే విధంగా నైట్ విజన్ కలిగి ఉంటాయని, ఈ కెమెరాలను పట్టణంలో పలు ప్రధాన కూడళ్లలో రైల్వే స్టేషన్, బస్ స్టేషన్స్, పట్టణంలోకి వచ్చి పోయే ప్రధాన ద్వారాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతం రాష్ట్ర సరిహద్దు కావడంతో వివిధ రకాల ఆస్థి సంభందిత నేరాలు, ఇతర రాష్ట్రాల నుండి ప్రభుత్వ నిషేధిత గంజాయి, పిడియస్ రైస్ వంటి ఇతర అక్రమ రవాణా జరగడానికి అవకాశం ఉందని, సిసి కెమెరాల ఆధారంగా వీటిని అధిగమించడంతో పాటు, జరిగిన నేరాలను పరిశోధిండంలో సిసి కెమెరాల ప్రాధాన్యత కీలకం అన్నారు. జిల్లా ప్రజలు సిసి కెమెరాల ప్రాధాన్యతను గుర్తించి స్వచ్చంధంగా మీ మీ ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన జహీరాబాద్ డియస్పీ సైదా నాయక్, పట్టణ సిఐ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్ లను, పిరమిల్ సంస్థ యాజమాన్యాన్ని ఎస్పీ అభినందించారు.

## గ్రామీణ సిఐ జక్కుల హనుమంతుకు రివార్డు అందించిన ఎస్పీ



**జహీరాబాద్, జూన్ 6 (మన వార్త):** మహిళ హత్య కేసును ఛేదించిన గ్రామీణ వలయాధికారి (రూరల్ సీఐ) జక్కుల హనుమంతు ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ అభినందిస్తూ రివార్డును అందించారు. న్యాల్కల్ మండలం హద్నూర్ లో గత నెల జరిగిన ఒంటరి మహిళ హత్య ఉదంతం మన వార్త దిన పత్రిక పాఠకులకు తెలిసిందే. అట్టి హత్య కేసును రూరల్ సిఐ పోలీసు సిబ్బందితో కలిసి చాకచక్యంగా వ్యవహరించి హత్య కేసును ఛేదించారు. హంతకుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండుకు పంపారు. శుక్రవారం జహీరాబాద్ కు వచ్చిన ఎస్పీ సిఐ ని, పోలీసు సిబ్బందిని అభినందిస్తూ పది వేల రూపాయల రివార్డును అందించారు.

## సొంతింటి కళ ఇందిరమ్మ ఇళ్లతో సకారం..



**ఇల్లంతకుంట జూన్ 06 (మన వార్త ప్రతినిధి):**
నిరుపేదలకు సోంతింటి కళ ఇందిరమ్మ ఇళ్లతో సకారం అవుతుందని ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. మండలంలోని పత్తికుంట పల్లే గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి,ఎంపిడిఓ వై శశికళ,మాజీ ఎంపిపి గుడిసే అయిలయ్య వారితో కలసి లబ్దిదారులు ఎల్కపెల్లి రేణుక,బోయిని పద్మ, బట్టు రేణుక,జుట్టు రాజమణీ లకు ముగ్గు పోసారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ శ్రీజ,కార్యదర్శి సాయిసుధ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడ తిరుపతి రెడ్డి,జుట్టు నాగేష్,ఎగుర్ల కనుకయ్య,అలువాల పద్మయ్య,బోడ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో బడిబాట




**ఎల్కతుర్తి జూన్ 6 ( మన వార్త ప్రతినిధి)**
**-ప్రవేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు**

ఎల్కతుర్తి మండలం లోని జూన్ 6 గురువారం రోజున తిమ్మాపూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు దామర గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందు గాను మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ అనుభవ జ్ఞానం ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మీడియంలో ఉత్తమ బోధన, ప్రభుత్వ పాఠశాలలలో ఆహ్లాదకరమైన వాతావరణం ప్రాంగణం, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడం, ప్రతిరోజు విద్యార్థులకు రోజువారి ప్రార్థనలో సూక్తులు పద్యాలు మరియు వార్తలు కూడా చదివి వినిపిస్తారు. గ్రంథాలయం, క్రీడా మైదానం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో గేమ్స్%ఉ% స్పోర్ట్స్ నిర్వహణ జరిపించడం జరుగుతుంది. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ అలాగే బాల,బాలికలకు విడివిడిగా మరుగుదొడ్లు కూడా ప్రభుత్వ పాఠశాలలో కలవు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వసతులు పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫామ్,పౌష్టికరమైన మధ్యాహ్న భోజనం, నోట్ బుక్స్, ఇలా చాలా సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ఉంటాయి కనుక గ్రామ గ్రామాన ఉన్న తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, తిమ్మాపూర్ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ, పాఠశాల చైర్మన్ పుష్పలీల మరియు దామర పాఠశాల చైర్మన్ రాజేశ్వరి వీరితోపాటు తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న, విద్యార్థులు మరియు పెద్దమనుషులు అలాగే దామర గ్రామంలోని పెద్ద మనుషులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మందు బాబులు తస్మాత్ జాగ్రత్త..



**-మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షలు జరిమానాలు తప్పవు...**
**-రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి...**
**-డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 31మందికి జైలు శిక్ష,46 మందికి జరిమానాలు...**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 06 (మన వార్త ప్రతినిధి):**
జిల్లా వ్యాప్తంగా గత 10 రోజుల్లో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 46 మందికి జరిమానాలు మరియు 31 మందికి జైలు శిక్షలతో పాటుగా జరిమానాలు కోర్టు విధించినట్లు జిల్లా ఎస్పీ శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యత వ్యవహరించాలని,జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని,మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల,కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడితే జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడి జైలు శిక్షలు బారిన పడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ,ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్,రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం



**-ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్..**

**ఇల్లంతకుంట జూన్ 6 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ మన ఊరు మనబడి బడిబాట కార్యక్రమం శుక్రవారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లను కాపాడుకోవాలని అపార అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన ఉంటుందని గ్రామంలోని పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాల కి పంపాలని ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాల లే మేలు అని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తుకి బాటలు వేద్దాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలా గౌడ్ సర్,రమేష్ సార్,స్వప్న మేడం , హారిక మేడం,పవిత్ర మేడం, గజ్జల దేవరాజు,గజ్జల పరశురాములు,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి...




**చిన్న శంకరంపేట జూన్ 6 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, చిన్న శంకరంపేట తహసిల్దార్ మన్నన్ తెలిపారు, చిన్న శంకరంపేట మండలం జంగారాయి గ్రామంలో భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులను స్థానిక తహసిల్దార్ మన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించారు, భూ సమస్యలపై ప్రజలు దరఖాస్తులను పూర్తి చేసి రెవెన్యూ అధికారులకు అందజేశారు, రెవెన్యూ సదస్సు వద్దనే హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి తీసుకుంటున్నారు, రెవెన్యూ సదస్సుల వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు, అనంతరం తహసిల్దార్ మన్నన్ మాట్లాడుతూ మండలంలో ఆరు గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు పూర్తి చేయడం జరిగిందని వీటికి సంబంధించి 36 దరఖాస్తులు రావడం జరిగిందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ నిర్వహించడం జరుగుతుందని గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినిగం చేసుకోవాలని, వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని వారన్నారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ధరణి పోర్టల్ ఉన్నప్పుడు భూ సమస్యలు బాగా వచ్చాయని దాని ద్వారా ప్రజలు భూ సమస్యలకు సంబంధించి కలెక్టర్ ఆర్డిఓ కార్యాలయాలు చుట్టూ తిరిగేదని అలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రెవెన్యూ అధికారులను గ్రామాలకు పంపించి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్, రెవిన్ ఇన్స్పెక్టర్ రాజు, మండల సర్వేయర్ దుర్గాభవాని, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట లో భాగంగా గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించిన ఉపాధ్యాయులు




**చేగుంట జూన్ 6 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండలం వడియారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు లీలావతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో టి .చిన్నారెడ్డి హాజరై మాట్లాడుతూ పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు అంగన్వాడి స్కూల్ లో తర్వాత ఐదు సంవత్సరాల తర్వాత స్థానిక ప్రైమరీ పాఠశాలలో, పిల్లల్ని కచ్చితంగా తల్లిదండ్రులు చదివించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పిల్లల్ని ఇంటి దగ్గర ఉంచకూడదని అన్నారు. స్థానిక ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, కంప్యూటర్ ల్యాబ్ మరియు కిచెన్, డైనింగ్ హాల్,ఆడుకోవడానికి పిల్లలకు ఆటస్థలము మరియు ఇంకా అన్ని వసతులు మా స్కూల్లో ఉన్నాయన్నారు, పిల్లలకు కచ్చితంగా మా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లీలావతి, ఎంపీడీవో చిన్నారెడ్డి,తో పాటు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, పాఠశాల ఏ ఏ పీ సి చైర్మన్అమృత ,స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సిద్దిరాములు , స్థానిక పంచాయతీ సెక్రటరీ విజయ్ పాల్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయ బృందం, కళాశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు,విద్యార్థుల తల్లి తండ్రులు, పాల్గొన్నారు

# మోదీ పాలనకు పదకొండేళ్లు..



**ఇల్లంతకుంట జూన్ 06 (మన వార్త ప్రతినిధి):**
ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాబోయే కాలంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాల కార్యశాల శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆడిచర్ల రాజు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి అని అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో పల్లె దావఖన ఆవరణలో ముఖ్య అతిథి అడిచర్ల రాజు,మండల అధ్యక్షులు మొక్కలు నాటడం జరిగింది. ఆ తదుపరి పల్లె దావకాన వెళ్లి అక్కడి పరిస్థితి వీక్షించి అక్కడి వివరాలు తెలుసుకోవడం జరిగింది. 2014,2019,2024లో వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం,గత 11 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు చేపట్టి చారిత్రక విజయాలతో ముందు కొనసాగుతుందని బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో సమావేశం జరిగింది. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని,అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగాజూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని,తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అనంతరం 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం,23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్,25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని,పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తి స్థాయిలో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు,ప్రధాని మోదీ కి అభినందనలు,కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్,కొలనూరు ముత్తవ్వ,మామిడి హరీష్,గజ్జల శ్రీనివాస్ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి మండల నాయకులు దాసరి యాదగిరి,చిమ్మన గొట్టు శ్రీనివాస్,క్రియాశీల సభ్యులు పినికాశి అనిల్,లంకోజు చంద్రం, భూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు,పిల్లి గోపాల్,కుడుముల శ్రీహరి,మారవేణి రాజు,సుధాగోని శ్రీకాంత్,బూత్ కార్యదర్శి తొంటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దాబాలలో మద్యం సిట్టింగులపై పోలీసుల డేగ కన్ను...



**-రోడ్డు ప్రమాదాల నివారణకు వకడ్బందీ చర్యలు-తూప్రాన్ డిఎస్పి-నరేందర్ గౌడ్.**

**తూప్రాన్, జూన్ 6 (మన వార్తా ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)**
తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తూప్రాన్ డీఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. ప్రధానంగా 44వ జాతీయ రహదారికి ఇరుపక్కల ఉన్న దాబాలలో మద్యం సెట్టింగులు నిర్వహిస్తే సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాలకు గురై విలువైన జీవితాలను పోగొట్టుకోవడంతోపాటు కుటుంబాలను దిక్కు తోచని స్థితిలోకి తీసుకెళ్లడం విచారకరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణంతో తమ గమ్యాలను చేరుకోవాలని ఆయన సూచించారు.

# ఘనంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట జూన్ 06 (మన వార్త ప్రతినిధి)**
ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో మాజీ ఎంపీపీలు వుట్కూరి వెంకట రమణారెడ్డి,గుడిసె ఐలయ్య వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి,శాలువతో సన్మానించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టి ఆనంద రెడ్డి,మాజీ సర్పంచ్ లు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు,వర్తక వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ ని కలిసిన జిఎస్పి నాయకులు

**వెంకటాపురం జూన్ 6 మనవార్త**
వెంకటాపురం మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఏం వేణుగోపాల్ ను గొండ్వాన సంక్షేమ పరిషత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ఆధ్వర్యంలో నూతన తహసిల్దార్ ను ఆయన చాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. తహసీల్దార్ తో మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంత చట్టాలు పూర్తి స్థాయిలో అమలు కోసం కృషి చేయాలని కోరారు. ఆదివాసీ తాటి లక్ష్మయ్య,రాజేష్,చంటి,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి రాజన్న ఆలయ ఆదాయం మీద ఉన్న శ్రద్ధ



**-కోడెల సంరక్షణ మీద లేకపోవడం బాధాకరం**
**-బిజెపి రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ....**

**వేములవాడ జూన్ 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ప్రభుత్వానికి ఆదాయం మీద ఉన్న శ్రద్ధ చిత్తశుద్ధి రాజన్న కోడేల సంరక్షణ మీద లేకపోవడం బాధాకరమని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ అన్నారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ గోశాలను బిజెపి నాయకులతో కలిసి వారు శుక్రవారం సందర్శించారు. గోశాల పరిస్థితులు చూస్తుంటే హృదయ విదారకంగా ఉందన్నారు. కోడెలకు సమయానికి మేత వేయకపోవడం, చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని కోడెలను ఒకే షెడ్ లో ఉంచడం వలన ఇబ్బందులకు గురై మృత్యువాత పడుతున్నాయని మండిపడ్డారు. వారం 10 రోజులలో గోశాల పరిస్థితుల్ని చక్కదిద్దకపోతే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. వారి వెంట రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి వివేక్ రెడ్డి పట్టణ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**-వేములవాడ అర్బన్ మండలం చింతల్టన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్.....**

**వేములవాడ జూన్ 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం చింతల్టన గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు.. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో మంజూరి అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.. రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు.. గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు. మంజూరైన లబ్ధిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారనీ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదనీ ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లబ్ధిదారులు అందరు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం డబులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని వాపోయారు.. మళ్లీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో నేడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు... ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో సొంత ఇల్లు ఉ ఒదన్న సంతృప్తి కలుగుతోందన్నారు.

# వన మహోత్సవాన్ని ప్రణాళికబద్ధంగా విజయవంతం చేయాలి



**ములుగు జూన్ 6 మనవార్త**
జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి అటవీ,డి ఆర్ డి ఓ, నీటిపారుదల, వ్యవసాయం, హార్టికల్చర్, జిల్లా విద్య, మునిసిపల్ పట్టణ అభివృద్ధి అధికారులు, పోలీసులు, పశుసంవర్ధక, ఆరోగ్యం, వైద్య కుటుంబం, విద్యుత్తు, గిరిజన సంక్షేమం/ఐ టి డి ఏ అధికారులతో వన మహోత్సవం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాయువు, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా ప్రణాళికబద్ధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అటవీ, నీటిపారుదల శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం ద్వారా, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ ద్వారా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో దానిమ్మ, బొప్పాయి, నిమ్మ వంటి పండ్లు, ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటాలని తెలిపారు. అటవీ శాఖ సమన్వయంతో భూమి రకాన్ని నిర్ధారించి తదనుగుణంగా అవసరమైన మొక్కలను నాటాలని, ప్రహరీగోడ వెంబడి అలంకరణ మొక్కలు, లోతట్టు ప్రాంతాలలో పెరిగే మొక్కలను గుర్తించి నాటాలని తెలిపారు. రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్లో భాగంగా రావి, మర్రి,పూలు,పండ్ల మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ భూముల సంబంధిత శాఖల సమన్వయంతో ప్రయోజకరమైన మొక్కలను నాటాలని,అటవీ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీల వారిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి పరిరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యానవన శాఖకు కేటాయించే లక్ష్యాలకు అనుగుణంగా పొలం గట్లపై ఉద్యానవన మొక్కలు నాటడంపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్



**రామాయంపేట జూన్ 7 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
ఇందిరమ్మ రాజ్యంలోనే మనకు న్యాయం జరుగుతుంది, మన కష్టాలు తీరతాయని, మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. శుక్రవారం రామాయంపేట ఫంక్షన్ హాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేటలో 366 గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేయడం జరిగిందని నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం నియోజకవర్గంలో సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందన్నారు. గత ప్రభుత్వం మెదక్ నియోజకవర్గ సంక్షేమాన్ని విస్మరించిందని ఎద్దేవా చేశారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 16 నెలల్లోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి ప్రత్యక్షంగా కనపడుతుందన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలవుతుందన్నారు. విద్యా ,వైద్యం ప్రధాన ఎజెండాగా ముందుకు పోతూ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలకు వసతులు కల్పిస్తూ భవిష్యత్ తరాలు మన పిల్లలు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించే విధంగా ముందుకు పోతున్నామన్నారు నియోజకవర్గంలో ప్రజలందరూ బాగుండాలి ప్రజల సమస్యలు తీరాలని మీ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉంటామన్నారు మాటలు తక్కువ చేతలు ఎక్కువగా చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. అనంతరం గృహ నిర్మాణ లబ్ధిదారులకు 366 మంజూరి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,రామాయంపేట మున్సిపల్ కమిషనర్ , దేవేందర్,ఎంపీడీవో, సజీలుద్దీన్,మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, టిపిసి రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు, రామచంద్ర గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, సుందర్ సింగ్, చింతల యాదగిరి, విప్లవ కుమార్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగు,రాయితీ పథకాలపై అవగాహన సదస్సు



**ములుగు జూన్ 6 మనవార్త**
శుక్రవారం రోజున అంకన్నగూడెం గ్రామ%శీ% ములుగు మండలంలో జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉద్యాన పంటల సాగు,రాయితీ పథకాలపై గ్రామ రైతులకు అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి డి.సంజీవరావు మాట్లాడుతూ రైతులు వివిధ రకాల పండ్లు కూరగాయలు పంటలు సాగుచేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. అదేవిధంగా వివిధ పంటల సాగు విధానం చీడ పీడల యాజమాన్యం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. అదేవిధంగా రైతులు ఇందిర సౌర గిరి జలవికాస పథకము క్రింద ఆయిల్ ఫామ్,వివిధ రకాల పండ్ల తోటలు రాయితీపై సాగు చేయొచ్చు అని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా ఎంఐడిఎచ్ (సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్)లో భాగంగా రైతులు రాయితీపై వివిధ రకాల పండ్ల తోటలు కూరగాయలు సాగు చేసుకోవచ్చని వివరించారు. 50 శాతం రాయితీపై మల్చింగ్ రాయితీ ఉంటుందని పందిరి కూరగాయల సాగు కూడా చేసుకోవచ్చని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఎకరానికి 1140 రూపాయలు మొక్కకు 20 రూపాయల చొప్పున కడితే రైతులకు ఎకరానికి 57 ముక్కలు ఇవ్వడం జరుగుతుంది. నాలుగవ సంవత్సరం వరకు ఎకరానికి 4200 రూపాయలు అంతర పంటల సాగు యాజమాన్యం క్రింద ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అలాగే వివిధ రకాల పండ్లు, పూలు, కూరగాయలు,పత్తి సాగు చేసే రైతులకు బిందు, తుంపర సేద్య పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. బిందు సేద్య పరికరాలు చిన్న, సన్నకారు రైతులకు 5 ఎకరాలలోపు రైతులకు 90 శాతం రాయితీ 5 ఎకరాల పైన రైతులకు 80 శాతం రాయితీ ఎస్సీ,ఎస్టీ రైతులకు 100% రాయితీ అని వివరించారు. రాయితీ పొందదలచిన రైతులు ఉద్యాన అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఉద్యాన విస్తీర్ణ అధికారి రమేష్ , కే ఎన్ బయో సైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు హేమంత్ రెడ్డి,నవీన్ నాయక్, జగదీష్ నాయక్ ,పరీక్షిత్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి దేవేందర్ రెడ్డి, రైతులు వీరయ్య,కనకయ్య,రామయ్య,రమేష్,సాంబాయమ్మ మాణిక్యం,మంగ,తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 6 మన వార్తా జిల్లా ప్రతినిధి అంతోని**: మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మచ్చ బొల్లారం డివిజన్ కీ చెందిన లబ్ధిదారులు వరుసగా స్వప్న రెడ్డి 8500, నరేందర్ 60,000, లక్ష్మయ్య 60,000, సుక్సేన 25000, అల్వాల్ డివిజన్ కు చెందిన లబ్ధిదారులు మల్లేష్ 60,000, అనిత 60,000, వెంకటాపురం డివిజన్ కు చెందిన లబ్ధిదారులు విగ్నేశ్వర్ 60,000 . ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్,డోలి రమేష్,ఢిల్లీ పరమేష్, పవన్,ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి,జావేద్ , తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటపై గ్రామసభలు..



**తూప్రాన్, జూన్ 6 (మన వార్తా ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడానికి , విద్యా సంవత్సర ఆరంభంలో అధికారుల ఆదేశాలతోబడిబాట కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగానే శుక్రవారం తూప్రాన్ మండలంలోని మల్కాపూర్, కోనాయిపల్లి పిబి గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రులు తమకు సహకరించాలని వారు కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సకల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు సురేందర్ రావు, కోనాయిపల్లి పి బి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ లు కోరారు. ఈ సందర్భంగా బడిబాట కరపత్రాలను గ్రామ సభలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగరాజ్, రాజు, తాజా మాజీ సర్పంచ్ పాండు, తాజా మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్



**కొడిమ్యాల: జూన్ 6 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
కొడిమ్యాల మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ బైరి రాధా వెంకటి వారి చెల్లెలు రచన రాజ్ కుమార్ వివాహ వేడుకల్లో తాజా మాజీ జెడ్పిటిసి పూనుగోటి ప్రశాంతి కృష్ణారావు గార్లతో స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సుంకే రవిశంకర్ పాల్గొన్నారు.

## సర్కారు బడికి పోదాం.. మేలైన విద్యను పొందుదాం..



**శంకరపట్నం:జూన్06(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని విద్యార్థులకు మన ప్రభుత్వ పాఠశాలలోనే మేలైన విద్యను అందించేలా మనందరం కలిసి కృషి చేద్దామని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ అన్నారు. బడిబాటలో భాగంగా శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. అలాగే జిల్లా అధికారులు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా షూస్ అందించడమే కాకుండా ఆంగ్లం,గణితం నందు కూడా పాఠశాల నుండి పిల్లలను సెలెక్ట్ చేసుకొని జిల్లా స్థాయిలో అత్యున్నత ప్రమాణాలు గల కార్పొరేట్ పాఠశాలల సహకారంతో విద్యను అందచేస్తున్నారని తెలియచేసారు. గత సంవత్సరములో మన పాఠశాల ఇద్దరు విద్యార్తులు ఎంపికై శిక్షణ తీసుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా స్తాయిలో జరిగిన ఆంగ్ల,సైన్స్ ఫెయిర్ లో పాల్గొని తమ పాఠశాల విద్యార్థులు ప్రశంస పత్రాలు కూడా అందుకున్నారని తెలిపారు. పదో తరగతిలో 100% ఫలితాలు సాధించామని,తమ పాఠశాలలో దాదాపు 20 సంవత్సరాలకు పైగా అనుభవం కల్గిన ఉపాధ్యాయులు ఉన్నారని,ఈ విద్యాసంవత్సరం కూడా ఒక పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గ్రామంలోని విద్యార్థుల వివరాలు సేకరించామని మొదటిదశలో అందరిని కలిసి వివరించామని నేటి నుండి జరుగుతున్న బడిబాటలో భాగంగా మరొక్కసారి అందరిని కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మనందరం ఒకరినొకరు సహకరించుకొని మన ఊరి పాఠశాలను కాపాడుకొందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బడిబాటలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామప్రజలు,పాఠశాల ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకి ఫీజు మినహాయించాలి



**– టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు....**
**– జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతి...**
**కరీంనగర్, జూన్ 06( మన వార్త ప్రతినిధి)**
కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీరామ్ మొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ జర్నలిస్టులు సరైన వేతనాలు లేక కనీస ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది జర్నలిస్టులు విద్యార్థుల ఫీజులు చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. జిల్లాలో అనేకమంది విలేకరులు జర్నలిజంలో నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజు మినహాయింపు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేసి జర్నలిస్టులకు అండగా నిలవాలని డిఈవో కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై డిఈవో సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ..



**జమ్మికుంట, జూన్ 06( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి మరియు ధర్మారం ఏరియాలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన పలువురి లబ్దిదారులు ఇంటి నిర్మాణం కోసం భూమి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు దేశిని కోటి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరం నుండి సొంత ఇల్లు లేక కిరాయి ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదల కళలను సహకారం చేస్తూ, వాళ్ళ ముఖంలో చిరునవ్వును చూడాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ బాబు ఈ ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి, తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి,పిట్టల శ్వేతా రమేష్,దేశిని రాధా సదానందం, కాంగ్రెస్ నాయకులు ముద్దు మల్ల రవి, పోతుల శ్రీనివాస్, వినయ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ ఏసీపీ నరసింహ రావును కలిసిన రాజభద్రయ్య



**హసన్ పర్తి జూన్ 06(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ ఏసీపీగా నూతనంగా భాద్యతలు తీసుకున్న నరసింహ రావును టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య సీఐ రవికుమార్ కు పూల బోకే అందించి,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హనుమకొండ పట్టణంలో శాంతి భద్రతల గూర్చి రాజభద్రయ్య ఏసీపీ నరసింహ రావుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదరసాని శివాజీ, దేవేందర్, సాయి కిరణ్, శివ, బొడ్డు ప్రసాద్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల పోస్టర్ ఆవిష్కరణ



**తూప్రాన్, జూన్ 6 (మన వార్తా ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)**
రామయంపేటలో ప్రభుత్వం నూతనంగా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసింది. ప్రవేశాల కోసం ప్రచురించిన ప్రచార పోస్టర్ ను తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి కళాశాల అధ్యాపకులతో కలిసి తన చాంబర్లో శుక్రవారం ఆవిష్కరించారు. అనుభవం కలిగిన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం విద్యార్థుల అదృష్టంగా భావించాలని ఆర్డిఓ జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. కళాశాల ప్రత్యేకతల గురించి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్ వివరించారు. తూప్రాన్, చేగుంట, నార్సింగి, నిజాంపేట, రామాయంపేట మండలాలలో ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు అడ్మిషన్ల కోసం సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భరత్ కుమార్, వెంకటేశం, రాజు, సుజాత, భవాని, నవీన్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్



**చేగుంట జూన్ 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంటమండలం పులిమామిడి గ్రామానికి చెందిన పంతుల మల్లయ్య మరణించిన విషయం తెలుసుకున్న సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీ ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో తీయేటి రాధాకృష్ణ,కురుమ లడ్డు,సతీష్,నాగరాజు,ఎల్లం,స్వామి,బండ్ల వేణు,రమేష్,శివులు,సాయికుమార్ ప్రవీణ్,శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతము లోనే బడి బాట




**గంభీరావుపేట జూన్ 6 మనవార్త ప్రతినిధి.**
మన ఊరు మనబడి ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట. ఈరోజు గంభీరావు పెట్ మండలం. గోరంటాల గ్రామంలో. గ్రామ ప్రజలు వనంలోకి జనం జనంలోకి మనం. ఆ జనం తో మనం మన ఊరు మనబడి. బడి బాట కార్యక్రమం అటవీ ప్రాంతము లోనే ఏర్పటు చేసి. ప్రాథమిక పాఠశాల. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం. ఏఏపిసి చైర్మన్లు. పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి గ్రామ అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి గ్రామ ప్రజలందరినీ కలిసి గ్రామంలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థి మన ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని మన గోరంటాల గ్రామ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని గ్రామ ప్రజలకు యువకులకు వివిధ కుల సంఘాల పెద్దలకు చెప్పనైనది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రం రవీందర్ రెడ్డి ఏ ఏ పీ సి. చైర్మన్లు. బి. సుమ. జి అనిత.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే. మనోహర్ రెడ్డి ఉపాధ్యాయులు పొన్నాల బాల్ రెడ్డి. సంధ్య భాగ్యలక్ష్మి ఇందిర మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భవాని . శ్రీశైలం మమతా లత .నవ్య .జోత్స్న. ఉపాధ్యాయ బృందం.. మరియు గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.

## అంకుషాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను కాపాడాలి



**జమ్మికుంట, జూన్ 06( మన వార్త ప్రతినిధి ):**
జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో గల సర్వేనెంబర్ 570లో ప్రభుత్వ భూములను కాపాడాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వరులూరి కిషోర్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డికి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో టిడిపి ప్రభుత్వం అప్పటి ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి చెందినటువంటి అందరికీ 180 గజాల చొప్పున ఇవ్వడం జరిగింది, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం అండదండలతో కొంతమంది వ్యక్తులు నాయకులు ఒక మూటగా ఏర్పడి ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారని అదేవిధంగా కొన్ని గుంటలలో అక్రమ కట్టడాలు కడుతున్నారని కావున జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి ప్రభుత్వవో ని కాపాడాలని లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయబడతామన్నారు.

## గుండ్రెడ్డిపల్లిలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు



**తూప్రాన్, జూన్ 6 (మన వార్తా ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి లో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు పెద్దమ్మతల్లిని గ్రామ వీధులలో ట్రాక్టర్ పై ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లికి జలాభిషేకం నిర్వహించారు. ఆదివారం పెద్దమ్మ తల్లి , నల్ల పోచమ్మ తల్లివిగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట .అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని ముదిరాజ్ కులస్తులు తెలిపారు.

## పేదవారు సంతోషంగా ఉండటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**నిజాంపేట జూన్ 6(మన వార్త ప్రతినిధి నరేందర్)**
పేదవారి కండల్లో చిరునవ్వు చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో శుక్రవారం మండలంలోని 293 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు. ప్రజలకు న్యాయం చేయకుండా ప్రజల సొమ్మును దోచుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు విద్యా వైద్యం అందించాలనే కృత నిత్యంతో కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతి నిరుపేద బాగుండాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులను అందించి సన్న బియ్యాన్ని అందజేస్తున్నామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతలలో చూపించే ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో ప్రజలు బాగుంటేనే పార్టీ బాగుంటుందనే లక్ష్యంతో ముందుకెళుతున్నామన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథం లో నడిపించేందుకు మీ కుటుంబంలో ఒక సభ్యుడిలా ఉంటూ నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. అనంతరం మండలానికి సంబంధించి 9 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీఓప్రవీణ్,మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొమ్మటబాబు, యూత్ అధ్యక్షుడు రామచందర్ నాయక్,మాజీ సర్పంచులు అమరసేనారెడ్డి,ఆకుల బాలయ్య,మధుసూదన్ రెడ్డి,వినోద్ నాయక్, శ్రీనివాస్ నాయక్ బాజా రమేష్, కాశ రాజేశం,గుమ్ముల అజయ్, మసుద్ అలీ,బోయిని చంద్రం,అంజిరెడ్డి,లింగస్వామి, బోడపట్ల స్వామి,కనకరాజు, కాకి రాజయ్య,ప్రవీణ్ రెడ్డి, గరుగుల శ్రీనివాస్,సుధాకర్,మెట్టు వెంకట్,నాగరాజు,శ్రీశైలం, ఆయా గ్రామాల కార్యదర్శులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్ జున్ 06, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన కనుకదుర్గమ్మ దేవాలయం ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు శుక్రవారం దుర్గామాత ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, రాష్ట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని పాములపర్తి లో దుర్గామాత దేవాలయం నిర్మించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బబ్బూరి మలేష్ గౌడ్, పాతూర్ తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సులు,వండిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకం యాదగిరి ,పత్తి నర్సింలు , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్,ఉపాధ్యక్షుడు మలేష్,బోయిని లక్ష్మణ్,చెక్కాలి మలేష్,సిద్ధమొల నర్సింలు,పద్మ నర్సింలు,వెంకట్ గౌడ్,మహేష్ గౌడ్,నాగరాజు, గౌడ్ మొద్దు మహేష్,స్వామి వేణు గౌడ్,నవీన్,గండయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మహిళను ఆదుకున్న యువకుడు



**మల్యాల, జూన్ 06(మన వార్త ప్రతినిధి)**
మల్యాల కేంద్రానికి చెందిన యువకుడు గుండెటి రవితేజ ఆపదలో ఉన్న ఓ మహిళకు రక్తదానం చేసి ఆదుకున్నాడు. బీర్పూర్ మండలం నరసింహుళపల్లి గ్రామానికి చెందిన మధులత అనే మహిళ డెలివరీ కోసం జగిత్యాలలోని సివిల్ హాస్పిటల్లో చేరగా డాక్టర్స్ ఓ పాజిటివ్ రక్తం అవసరం అని చెప్పగా పేషెంట్ కుటుంబ సభ్యులు మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులుని సంప్రదించడంతో, అతను మల్యాల గ్రామానికి చెందిన గుండేటి రవితేజను సంప్రదించడంతో, ఆయన స్పందించి జగిత్యాల వెళ్లి రక్తదానం చేసి మహిళను ఆదుకున్నాడు. ఈ సందర్భంగా రవితేజను పలువురు స్థానికులు అభినందించారు.

## ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా పుస్తే మట్టెలు అందజేత



**-నవ వధువుకు పుస్తే మట్టెలు అందజేసిన గోలి సంతోష్...**
**గజ్వేల్ జూన్ 06 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ సౌజన్యంతో ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా నవ వధువు వివాహానికి పూస్తే మట్టెలు అందజేశారు ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన నవ వధువు వివాహానికి మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని త్వరలో ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదినం ఉన్నదని వారి జన్మదినం పురస్కరించుకొని ముందస్తు సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా,నాయకులు మర్కంటి కనకయ్య, ఆర్ కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో శ్రీపాల్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జూన్ 06(మనవార్త ప్రతినిధి):** శుక్రవారం ఉదయం గుండె పోటుతో పరమపదించిన హనుమకొండ మండల తహసీల్దార్ కర్ర శ్రీపాల్ రెడ్డి భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళీలు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పి ప్రవీణ్య , అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో రమేష్ రాథోడ్ తహసీల్దార్లు, అధికారులు. పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ. విధి నిర్వహణలో నిత్యం ప్రజల పక్షాన నిబద్ధతతో పనిచేసిన శ్రీపాల్ మరణవార్త చాలా బాధాకరమని ఎమ్మెల్యే నాయిని విచారం వ్యక్తం చేశారు. శ్రీపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై సంవిధాన్ వైట్ టీషర్ట్ కార్యక్రమం



**శంకరపట్నం:జూన్06(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ పాఠశాలలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై సంవిధాన్ వైట్ టీ షర్ట్ కంపెయింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని సరస్వతి,భారతమాత విగ్రహాలను మరియు చుట్టు పరిసరాలను యూత్ కాంగ్రెస్ నాయకులు శుభ్రం చేశారు. అనంతరం ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్,వైట్ టీషర్ట్ క్యాంపెయిన్ సభ్యులు మహమ్మద్ హిస్సామోద్దీన్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గండికోట రవి,యూత్ కాంగ్రెస్ నాయకులు గొడిశాల ప్రవీణ్, నూనె శ్రీకాంత్,బాడిసే కృష్ణ కాంత్,పంద్రాల మహేష్,ఎండి అయాన్,కనకం మహేష్,ఎండి ఆదిల్,ఎండి సోను,దండు చిరు సాయి,ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను 10 ఏళ్లలో వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం...



**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.**

**యాదాద్రి జిల్లాలో 1051.45 కోట్లతో శంకుస్థాపనలు చేసిన సీఎం.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రజలు సహకరిస్తే తెలంగాణను 10 ఏళ్లలో వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా , ఆలేరు నియోజకవర్గం , తిరుమలగిరి గ్రామంలో సుమారు 1051.45 కోట్ల రూపాయల విలువచేసే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ పేద ప్రజలు దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా నిలబెడతానని , జపాన్ , సింగపూర్ సరసన రాష్ట్రాన్ని నిలుపుతానని అన్నారు. దేశంలో వందేళ్లలో ఎవరు చేయని విధంగా మొదటిసారి కులగణను చేపట్టి రాష్ట్రంలో 56.36 శాతం బలహీన వర్గాలు ఉన్నారని లెక్కలు తీశామన్నారు. విద్యా , ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా , 600 బస్సులను స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇచ్చి వారు వ్యాపార రంగంలో రాణించే విధంగా చేశామని , ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు , పెట్రోల్ బంకులు , అమ్మ ఆదర్శ పాఠశాల పనులను , పాఠశాల యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళలకు అప్పగించమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని , గతం నుండి పేదోడు ఇందిరమ్మ ఇండ్లలోనే ఉంటున్నాడని చెప్పారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని , ఎట్టి పరిస్థితులలో గంధమల్ల రిజర్వాయర్ ను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునే విధంగా 100 నియోజకవర్గాలలో 20వేల కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని , ప్రైవేట్ రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించామన్నారు. ఆరు నూరైన మూసీ నదిని ప్రక్షాళన చేసి గోదావరి నది జలాలతో మూసిని నింపుతామని తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ముగ్గురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. అంతే కాక స్వయం సహాయక మహిళా సంఘాలకు 54 కోట్ల 70 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం ,మందుల సామెల్,ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, తీన్మార్ మల్లన్న, శ్రీపాల్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పర్యటక్ శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిసిపి ఆకాన్స్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం...



**-త్వరలో ఎన్నికలు..కొత్త మున్సిపాలిటీలపై ఉత్కంఠ..?**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఈ నెల చివరి వారం లేదా జులై తొలి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పదవీకాలం ఎప్పుడు ముగిసిందంటే...?గ్రామ పంచాయతీల్లో సర్పంచ్లు , వార్డు మెంబర్ల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. జిల్లా , మండల పరిషత్తులంటే ఎంపీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన , జెడ్పీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన ముగిసింది. మున్సిపాలిటీలు , కార్పొరేషన్ల విషయానికి వస్తే చాలా మున్సిపాలిటీలు , కార్పొరేషన్ల పదవీకాలం జనవరి 26 , 2025 న ముగిసింది. కొన్నింటికి 2021లో ఎన్నికలు జరిగాయి. వాటి పదవీకాలం ఇంకా ఉంది. ఈ పదవీకాలం ముగిసిన స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల ద్వారా పాలన సాగుతోంది. గ్రేటర్ హైదరాబాద్ , వరంగల్ , ఖమ్మం కార్పొరేషన్లతో పాటు కొన్ని మున్సిపాలిటీలకు 2021లో ఎన్నికలు జరిగాయి. వీటి పదవీకాలం 2026లో ముగియనుంది.స్థానిక సంస్థల సంఖ్య తెలుసా...?తెలంగాణలో 12,991 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. అంతకు ముందు 12,769 పంచాయతీలు ఉండేవి. జిల్లాకో జిల్లా పరిషత్తు ఉంటుంది కాబట్టి , తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 33 జిల్లా పరిషత్తులు ఉంటాయి. వీటి పాలనా ప్రతినిధులుగా 33 మంది జెడ్పీటీసీలు ఉన్నారు. తెలంగాణలో 620 మండలాలు ఉన్నాయి. వీటికి మండల పరిషత్తు ఉంటుంది. వీటికి పాలనా ప్రతినిధులుగా 620 ఎంపీటీసీలు ఉన్నారు. తెలంగాణలో కొత్తగా 12 మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు. వీటికి కలుపుకుంటే 153కు పెరుగుతుంది. ప్రస్తుతం 131 మున్సిపాలిటీలు ఉన్నాయి. వేగంగా కొత్త మున్సిపాలిటీలు.. కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు ప్రక్రియ.తెలంగాణలో కొత్తగా ఏర్పడిన/ప్రతిపాదించబడిన మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి. ఈ వివరాలు ఇటీవల వచ్చిన వార్తలు మరియు ప్రభుత్వ ప్రకటనల ఆధారంగా ఉన్నాయి, కొన్నింటికి సంబంధించిన తుది నోటిఫికేషన్లు ఇంకా వెలువడాల్సి ఉండవచ్చు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన ఎంపీ డా.కడియం కావ్య ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

**వరంగల్ జిల్లా జూన్ 06(మనవార్త ప్రతినిధి):**రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. పర్వతగిరి, గాయత్రీ గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె. ఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ నిరుపేదల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. నిరుపేద ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్లు ప్రతీక అని ఎంపీ పేర్కొన్నారు. నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న సోయి గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట నిరుపేదలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు.ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు పరుస్తున్నదన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, రైతు భరోసాతోపాటు సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నదన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వనున్నదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏది చేసిన పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తుందన్నారు.మా కుటుంబ సభ్యులు అంతా పుట్టి పెరిగిన నేల పర్వతగిరి అని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు.పర్వతగిరి బిడ్డగా తానెప్పుడూ రుణపడి ఉంటానని, ఇక్కడి ప్రజలకు ఏ సమస్య వచ్చినా అది తీర్చడానికి తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేసారు.ఇక్కడి ప్రజల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిదని, ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు.ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలను పొందిన లబ్ధిదారులకు ఎంపీ డా.కడియం కావ్య శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి అమ్మవారికి ఘనంగా కుంకుమార్చన సేవ



**-వెంకన్న స్వామి నిత్య కల్యాణ మహోత్సవం...**

**-ఘనంగా వెంకటేశ్వర స్వామివారి తిరువీధి ఉత్సవం..బంగారు ఉయ్యాలపై దర్శనమిచ్చిన స్వర్ణగిరీశుడు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శుక్రవారం రోజు ఉదయం సుప్రభాతం సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు , ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు. వేసవి సెలవులు కావడంతో స్వర్ణగిరి దివ్య క్షేత్రానికి భక్తుల తాకిడి మరింత ఎక్కువైనందున భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చిన్నపిల్లలకు వృద్ధులకు త్రాగునీటి ఏర్పాట్లు , చలువ పందిళ్ళు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్య కరములచే వందలాది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈరోజు సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామి వారిని మహా మంగళ హారతులను సమర్పించారు..అనంతరం భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించుకుని ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థిక సహాయం



**జమ్మికుంట, జూన్ 06( మన వార్త ప్రతినిధి):**

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పురపాలక సంఘం ఉద్యోగి కుమారస్వామికి తన బాల్య మిత్రులు విచారం వ్యక్తం చేస్తూ మృతుని ఫోటోకు ఘనంగా నివాళులు అర్పించారు.ఆబాది జమ్మికుంట కు చెందిన పులాల కుమారస్వామి గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీ వరకు అంకితభావంతో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ హుజరాబాద్ లో కొన్ని సంవత్సరాలుగా నిర్వహించిన సేవల గాను ఎందరో అధికారులతో అవార్డులు అందుకున్న వ్యక్తి, మున్సిపల్ బిల్లు వసూలలో రాష్ట్ర స్థాయిలో అవార్డు రావడం తన వంతు ఎంతో కృషి ఉందని అన్నారు. కానీ గుండెపోటుతో అలాక మరణి చెందడం చాలా బాధాకరమని అన్నారు.శుక్రవారం బాల్య మిత్రులందరు పెద్దకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బత్తిని సది గౌడ్, పూదరి విజయ్ గౌడ్, పంజాల శీను రాజు సారయ్య రచ్చ గణేష్ సుమన్, బిట్ల రమేష్ అనిల్, శీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండలం ఎస్సైగా సిరిసిల్ల అశోక్ బాధ్యతల స్వీకరణ..



**-శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపు..**

**ఇల్లంతకుంట జూన్ 06 ( మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలం నూతన ఎస్సైగా సిరిసిల్ల అశోక్ శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.ఇల్లంతకుంట లో విధులు నిర్వర్తించిన కదిరె శ్రీకాంత్ గౌడ్ కరీంనగర్ ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్ కు బదిలి పై వెళ్లారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో జరిగిన సాధారణ సమావేశంలో నూతన ఎస్సై మాట్లాడుతూ,మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.గ్రామాల్లో ఎటువంటి శాంతి భద్రతలకు భంగం జరగకుండా పోలీస్ వ్యవస్థ ప్రజలతో సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి ఒక్కరూ నేరాల నివారణలో భాగస్వాములు కావాలి,అని ఆయన పేర్కొన్నారు.అంతేగాక,మండలంలో శాంతి,భద్రతలను మరింత బలోపేతం చేయడం కోసం స్థానికంగా ప్రత్యేక చర్యలు చేపడతామని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల నైపధ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల ప్రజలు సహకరించాలని తెలిపారు.

## ఈ నెలలోనే రైతుల ఖాతాల్లోకి రూ. 2 వేలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ఏటా 3 విడతల్లో రూ. 6000 రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటి వరకు 19 విడతల్లో అకౌంట్లో డబ్బులు జమ చేయగా.. ఇప్పుడు 20వ విడత డబ్బులను ఈ నెలలోనే జమ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదికి సంబంధించి తొలి విడత రూ. 2 వేలను ఫిబ్రవరిలో జమ చేయగా..రెండో విడత నగదును ఈ నెల మూడోవారంలో జమ చేయనున్నట్లు సమాచారం.కిసాన్ నిధి అందాలంటే అర్హులైన రైతులు ఈ-కేవైసీ చేసుకోవాలి.

## ఎంఈఓ నూతన భవనానికి భూమి పూజ చేసిన ఎంఈఓ



**నార్సింగ్ జూన్ 6 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని నార్సింగి మండల విద్యాధికారి గంగాబాయ్ పేర్కొన్నారు శుక్రవారం నార్సింగ్ లో జరిగిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విద్య వనరుల కేంద్రం భవన నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించారు. రూ. 40 లక్షల నిధులు భవన నిర్మాణం కోసం మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని వీటితో విద్యార్థులకు నాణ్యమైన విద్యా లభిస్తుందని ఆమె పేర్కొన్నారు మండలంలో ఎంఆర్సి భవన నిర్మాణానికి గాను రూపాయల 40 లక్షల మంజూరైనాయని త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపోయారు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై తాము కృషి చేస్తున్నామని ఎందుకు ఆయా గ్రామాల్లో ప్రజల సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు విద్యా వ్యవస్థ ప్రతిష్టపరచడానికి గాను కృషి చేస్తున్నామని ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి పై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన విద్య అందజేస్తామని ఆమె పేర్కొన్నారు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని అను సూచించారు. అంతకుముందు భవన నిర్మాణానికి గాను ఎంఈఓ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన నిర్వహించారు కార్యక్రమంలో పి ఆర్ సి సాయి, మైలారం బాబు, కుమ్మరి నర్సింలు, సిహెచ్ ప్రభాకర్, కాంట్రాక్టర్ చల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**-త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ..**
**-అల్లా దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి..**
**హనుమకొండ జూన్ 06(మనవార్త ప్రతినిధి):**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముస్లిం సోదర,సోదరీమణులకు ఈద్ ఉల్ అధా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం,సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.ఈ పండుగ జరుపుకొంటారన్నారు.భక్తి భావం, విశ్వాసం, కరుణ,ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు.ఈ పండుగ సోదర భావం,ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు.అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు.అల్లా దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

## కోలాహలంగా సాగిన ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జూన్ 6 మనవార్త.**
బిజెపి మేడ్చల్ నియోజకవర్గ క%శీ%టెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో ఉదయం నుండి వెల్లువలా తరలివచ్చిన అభిమానులు,కార్యకర్తల శుభాకాంక్షల వెల్లువతో కోలాహలంగా సాగింది. నియోజకవర్గంలోని పలువురు మున్సిపాలిటీల అధ్యక్షులు, సీనియర్ నేతలు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో ఒక విలక్షణమైన నేతగా సుదర్శన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అని అభిలషించారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**-త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ...**
**-అల్లా దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 06 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య ముస్లిం సోదర , సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్ )పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం , సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ..ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం , విశ్వాసం , కరుణ , ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపు కోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం , ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య పేర్కొన్నారు.

## అమృత సాయి హాస్పిటల్ ని ప్రారంభించిన మాజీ చైర్పర్సన్ ముల్లి పావని



**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జూన్ 6 మనవార్త.**
ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన అమృత సాయి హాస్పిటల్ ని ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా హాస్పిటల్ యాజమాన్యంకి శుభాకాంక్షలు తెలుపుతూ ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ ప్రజలకు అదేవిధంగా చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అదేవిధంగా పేద మధ్య తరగతి ప్రజలకు అతి తక్కువ ధరలో వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు నాగరాజు,అభిలాష్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు (ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్)..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6 (మన వార్త ప్రతినిధి )**
బక్రీద్ పండుగ సందర్భంగా కులమతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ,విధ్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు,అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు.ప్రజలు శాంతియుతంగా,సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని తెలిపారు.ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్ధన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు,పోలీసుల పర్యవేక్షణ,నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి,చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.పాడి ఆవులను, లేగ దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు.ప్రధానంగా నిబంధనలకు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని,చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్,తదితర సామజిక మాధ్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు.ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 నకు,స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు,ముస్లిం మత పెద్దలు,ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సుజాతనగర్ పి ఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో



**-ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గ్రామ సభ...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6 (మన వార్తా ప్రతినిధి )**
సుజాతనగర్ మండల కేంద్రంలోని పి ఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు రేవంత్ సర్కార్ జూన్ 6 నుంచి 19వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రోగ్రామ్ నిర్వహించాలని నిర్ణయించింది ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అధికారులు ఏ ఎం ఓ సైదులు ఏ ఎస్ ఓ సతీష్ ప్రధానోపాధ్యాయురాలు కె పూర్ణమ్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమంకు సంబంధించిన కార్యక్రమం గురించి వివరిస్తూ పాఠశాలల్లో మరమ్మతులు పూర్తి చేసుకుని జూన్ 12వ తేదీన విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానుండటంతో పాఠశాలలను సుందరంగా అలంకరించాలని బడులలో పండగ వాతావరణం తీసుకురావాలని విద్యాశాఖ భావిస్తుంది అన్నారు ఇందులో తల్లిదండ్రులను గ్రామస్థులను భాగస్వామ్యం చేస్తూ స్వాగతం పలకాలని తదనుగుణంగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) నిర్వహించాలని బడిబాట షెడ్యూల్ 2025 రోజువారీ కార్యక్రమాలు జూన్ 6న స్థానిక ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పెద్ద ఎత్తున గ్రామసభ నిర్వహణలో భాగంగా శుక్రవారం గ్రామ సభ నిర్వహించా మని అలాగే జూన్ 7న ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి బడీడు పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించాలని జూన్ 8, 9, 10 తేదీల్లో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేయాలి అన్నారు అలాగే గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన చేపట్టి గ్రామాల్లోని డ్రాపౌట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేలా ఏర్పాట్లు చేసుకోవాలని ప్రత్యేకావసరాలున్న పిల్లలను గుర్తించి అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పించాలి.జూన్ 18న తల్లిదండ్రులను గ్రామస్థులను పాఠశాలలకు ఆహ్వానించి తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన డిజిటలీకరణ ఇతర ఆధునిక సౌకర్యాలను చూపించి వాటి గురించి వివరించాలి జూన్ 19న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ముగింపు రోజు విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయాలి అని ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుల మధ్య ఘనంగా గంప సతీష్ జన్మదిన వేడుకలు



**వేములవాడ జూన్ 06 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ గంప సతీష్ యొక్క జన్మదినం సందర్భంగా మిత్రుల ఆధ్వర్యంలో గంప సతీష్ ని శాల్వాతో సన్మానించి కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు గంప సతీష్ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా మిత్రులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో దెబ్బేటి ప్రవీణ్, నరాల అభిషేక్, నరాల సాయికుమార్, ఆకుల మహేష్, పాల్గొన్నారు.

## రిషిక పిల్లల హాస్పిటల్ లో తల్లి పిల్లల సేవలు ప్రారంభం




**జమ్మికుంట, జూన్ 06( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని వినవంక రోడ్డు,గాయత్రి బ్యాంక్ గల్లి లో డాక్టర్ బీ ,రమేష్ అన్ని సౌకర్యాలతో ఇంటిని మారిపించేలా రిషిక పిల్లల ఆసుపత్రి నెలకొల్పి సేవలందిస్తున్నారు.ప్రజలు మరిన్ని సేవలు అందించడానికి డాక్టర్ రమేష్ మరోక ముందడు వేశారు. రిషిక ఆసుపత్రి లో తల్లి సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి .రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి రమేష్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో గల రిషిక పిల్లల ఆసుపత్రి లో తల్లి పిల్లల పూర్తి ఆరోగ్య సంరక్షణ ఒకే చోట ఉండాలనే ఉద్దేశంతో డాక్టర్ కె .జ్యోతి రెడ్డి, స్త్రీల, ప్రసూతి వైద్యనిపులు రిషిక పిల్లల ఆసుపత్రి లో



అందుబాటులో ఉండి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బి. రమేష్ తెలిపారు. మా హాస్పిటల్ నందు క్యాష్ లెస్ సేవలు, అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకము తల్లి పిల్లలు ఉండడానికి ప్రత్యేకమైన గదులు ఉన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జమ్మికుంట పట్టణ ప్రజలు, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వావిలాల లో రెండు రోజులు భూ భారతి సదస్సులు



**-తహశీల్దార్ వెంకట్ రెడ్డి...**
**జమ్మికుంట, జూన్ 06( మన వార్త ప్రతినిధి):**
భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ భారతి చట్టంలో భాగంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఈనెల మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకు జమ్మికుంట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ వెంకటరెడ్డి రైతులకు తెలిపారు.9,10 తేదీలలో వావిలాలలో రెండు రోజులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 04 గంటల వరకు వావిలాల రైతు వేదికలో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున వావిలాల,నగురం, నాగరం, పాపక్కపల్లె గ్రామాల రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకొనుటకు నిర్ణీత నమునలతో దరఖాస్తు చేసుకుని రెవెన్యూ సదస్సును వినియోగించుకోవాలని కోరారు.